పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## బొడ్డు ఆధ్వర్యంలో గ్రీవెన్స్, కార్యకర్తల సమావేశం..



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్ 17:**రాజానగరం నియోజకవర్గం, బూరుగుపూడి గేట్ వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం గ్రీవెన్స్ మరియు పార్టీ కార్యకర్తల సమావేసంలో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ప్రజల సమస్యలు పరిష్కరించడం పార్టీకి మొదటి కర్తవ్యమని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం చూపేలా కృషి చేయాలని సూచించారు. అదే సమయంలో పార్టీ సిద్ధాంతాలు,అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.
గ్రీవెన్స్ సమావేశంలో స్థానిక ప్రజలు, కార్యకర్తలు ఉంచిన సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని సూచించారు.
రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఎదగాలని, ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి: డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర





**గంగవరం, పెన్ పవర్ ఏప్రిల్ 17 :**ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని, పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని డిప్యూటీ ఎంపీడీవో కె. గోపన్న దొర అన్నారు. శుక్రవారం స్వర్ణ గంగవరం గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్-1ను సందర్శించి స్టాక్‌ను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అదేవిధంగా జనగణన స్వీయ గణన ,"మనమిత్ర" (వాట్సాప్ గవర్నెన్స్) సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి కుటుంబం తమ వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్షిత అటవీ ప్రాంతంలో కార్చిచ్చు






**పట్టించుకోని అటవీ శాఖ సిబ్బంది**

**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17:** రక్షిత అటవీ ప్రాంతంలో కార్చిచ్చు ప్రబలి, అటవీ ప్రాంతం దహనం అయిపోతున్న అటవీశాఖ సిబ్బంది పట్టించుకున్న దాఖలా లేవని పలువురు ఆరోపిస్తున్నారు.
మండలంలో సిరిమెట్ల అటవీ ప్రాంతంలో గత మూడు రోజుల నుండి కార్చిచ్చు రక్షిత అటవీ ప్రాంతమంతా దహనమైపోతుందని ఆరోపిస్తున్నారు. ఈ అటవీ ప్రాంతంలో చెలరేగుతున్న మంటల్లో పలు మూగ జీవరాసులు మంటలకు ఆహుతి అయిపోతున్నాయి అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల నుండి రక్షిత అటువీ ప్రాంతంలో మంటలు వ్యాపించడంతో కళ్ళు మంటలు వస్తున్నాయని, అదేవిధంగా పొగ కూడా వ్యాపించి ఉంటుందని అంటున్నారు. వేసవి ప్రారంభంలోనే అటవీ శాఖ అధికారులు రక్షిత అటవీ ప్రాంతం దహనం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ అనర్థాలు ఏర్పడుతున్నాయని స్థానికులు అంటున్నారు. స్థానికంగా ఉండవలసిన బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, డిఆర్ఓలు సకాలంలో విధులు నిర్వర్తిస్తే అటవీ ప్రాంతం దహనం అయ్యేది కాదని స్థానికులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సిరిమెట్ల అటవీ ప్రాంతంలో రగులుతున్న కార్చిచ్చును నివారించి, మూగ జీవాలను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా అటవీశాఖ సిబ్బందిపై ఉందని స్థానికులు అంటున్నారు.

## మే 9 శనివారం తాడేపల్లిగూడెం కోర్టు భవనముల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్ ఏప్రిల్17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు 2026 మే 9 శనివారం తాడేపల్లిగూడెం కోర్టు భవనముల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు 11వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ షేక్ సికందర్ బాషా తెలియజేశారు. ఈ లోక్ అదాలత్‌లో చాలా కాలం నుండి 30, 20, 10 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రయత్నిస్తామని, ఈ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు , బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కరించబడతాయని తెలియజేశారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకుని తమ వివాదాలను పరిష్కరించుకోవాలని కోరారు

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో"మన ఊరి బడిని కాపాడుకుందాం" కార్యక్రమం ప్రారంభం






**గంగవరం, పెన్ పవర్ ఏప్రిల్ 17:**ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో యూటిఎఫ్ ఆధ్వర్యంలో "మన ఊరి బడిని కాపాడుకుందాం" కార్యక్రమాన్ని గంగవరం మండల కేంద్రంలో శుక్రవారం ప్రారంభించారు. తహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు, ఎంపీడీఓ వై. లక్ష్మణరావు, మండల విద్యాశాఖాధికారి మల్లేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ, మండల అధ్యక్షుడు కారం బొజ్జిదొర నాయకత్వంలో పాత బ్యాంక్ వీధి నుండి హనుమాన్ సెంటర్ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులతో భారీ ర్యాలీ నిర్వహించారు.తహసీల్దార్, ఎంపీడీఓలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను వివరించి, తల్లిదండ్రులు ఇంగ్లీష్ మాధ్యమ మోజులో ప్రభుత్వ బడులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. మండల విద్యాశాఖాధికారి మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విలువల బోధన జరుగుతుందని అన్నారు.యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ నూరుశాతం అక్షరాస్యత లక్ష్యంగా ఇంటింటికి వెళ్లి ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు బొజ్జిదొర, యూటిఎఫ్ నాయకులు వెంకన్నదొర, విజయలక్ష్మి, జానకమ్మ, కారం రాంబాబు, కారం లక్ష్మి, లావణ్య, గంగాభవానీ, నాగమణి, వంశీప్రియ, చిన్నారెడ్డి, ఆశ్రమపాఠశాల డిప్యూటీ వార్డెన్ ఎం.లావణ్య, యూటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## పిడతమామిడిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహణ






**గంగవరం, పెన్ పవర్ ఏప్రిల్ 17 :**గంగవరం మండలం పిడతమామిడి గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. పిడతమామిడి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, గంగవరం ఐసిడిఎస్ సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను ప్రజల నుండి తెలుసుకున్నారు. అలాగే పిడతమామిడి సచివాలయం పరిధిలో, నెల్లిపూడి పంచాయతీలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పిస్తూ జీవితం ప్రారంభ దశలో (0--2 సంవత్సరాలు) మెదడు అభివృద్ధి కీలకమని, ఆ సమయంలో పిల్లలను టీవీ, మొబైల్, ల్యాప్‌టాప్ వంటి స్క్రీన్‌లకు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు.జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, స్థానికంగా లభించే రాగులు, కొర్రలు, సజ్జలు, పండ్లు వంటి పోషకాహారాన్ని అలవాటు చేయాలని తెలిపారు. ప్యాకేజ్డ్ ఆహారం వల్ల రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు.ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సూపర్వైజర్ పి. చిన్నసీత, మహిళా పోలీస్ కె. వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సెన్సెస్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి: కలెక్టర్ దినేష్ కుమార్






**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 17:**పోలవరం జిల్లాలో ప్రతి పౌరుడు జనాభా గణన (సెన్సెస్)లో భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ కార్యాలయంలో కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, డివిజనల్ ఫారెస్ట్ అధికారి శివకుమార్ గంగల్ తమ కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా సెల్‌ఫోన్ల ద్వారా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి స్వీయ గణన విధానాన్ని ప్రారంభించారు.అదేవిధంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి, మెంబర్ గొర్లె సునీత గృహాల్లో కూడా జనాభా లెక్కల నమోదు చేపట్టి, డిజిటల్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సిహెచ్. బాలాజీ మాట్లాడుతూ, ఏప్రిల్ 16 నుండి 30 వరకు జరుగనున్న ఈ స్వీయ గణన కార్యక్రమంలో ప్రజలు తమ కుటుంబ వివరాలను సెల్‌ఫోన్ యాప్ లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.ఇంటింటికి వెళ్లి సెన్సెస్‌పై అవగాహన కల్పిస్తూ, ప్రతి కుటుంబం తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనాభా గణన అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టికి మార్గాని భరత్ రామ్ అభినందనలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సీనియర్ కార్మిక నాయకుడు వాసంశెట్టి గంగాధర రావుకి స్థానిక వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ నియామక ఉత్తర్వులు అందచేసారు. ఈ సందర్భంగా మార్గాని భరత్ వాసంశెట్టికి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వాసంశెట్టి గంగాధరరావు తన తండ్రి నాగేశ్వరరావుకి సమకాలీకులుగా ఉన్నారన్నారు. ఆయన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని వైసిపిలో రాష్ట్ర కార్యదర్శిగా నియమించాలని వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సిఫారసు చేస్తే ఆయన వెంటనే ఉత్తర్వులు విడుదల చేసారన్నారు. వాసంశెట్టి గంగాధరరావు మాట్లాడుతూ 1984 నుంచి కార్మిక నేపథ్యంలో రాజకీయాల్లో పనిచేస్తున్నానని తెలిపారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించారని కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు అప్పగించిన తాను పార్టీ బలోపేతానికి పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన జగన్‌కు, భరత్‌కు ధన్యవాదాలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సిటీ కి చెందిన ఎస్ ఎం సాదిక్ హుస్సేన్ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను పార్టీ కార్యాలయంలో కలిశారు. ఆయన సాదిక్ హుస్సేన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసి వెంకట్రావు, మార్తి లక్ష్మి, పోలు విజయలక్ష్మి, బిల్డర్ చిన్న, రొక్కం త్రినాధ్, ఆరే చిన్ని, తిరగటి దుర్గ, మార్తి నాగేశ్వరరావు, , శంకర్, కె.అనూరాధ, కృష్ణవేణి, తో పాటు రాజమండ్రి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు

## సాంకేతిక విద్యాశాఖ టైలరింగ్ పరీక్షల్లో స్వర్ణాంధ్ర విద్యార్థులు విజయం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 27:**స్వర్ణాంధ్ర ఉచిత కుట్టు శిక్షణ ద్వారా అనేకమంది ప్రభుత్వ పాఠశాలల్లో కుట్టు టీచర్లుగా పని చేస్తున్నారని స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు శనివారం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సాంకేతిక శిక్షణ పరీక్షలలో టైలరింగ్ అండ్ డ్రెస్ మేకింగ్ విభాగాల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థినులను రాంబాబు అభినందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, సుమారు 500 మంది స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎగ్జామినేషన్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారని స్వర్ణాంధ్ర ఉచిత శిక్షణ అందించి మెటీరియల్ బహుకరించిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కుట్టు టీచర్ పరీక్షా ఫలితాల్లో స్వర్ణాంధ్ర విద్యార్థులు విజయం సాధించడం పట్ల రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. మే 1 నుండి జూన్ 12 వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులో స్వర్ణాంధ్ర విద్యార్థులు చేరుతున్నారని వారికి ఆర్థిక సహాయాన్ని సంస్థ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పద్మావతి, దివ్య, స్వాతి లక్ష్మి కుసుమ వాసవి తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల సంత మార్కెట్ 'ఆసీలు' బహిరంగ వేలం..





**అడ్డతీగల ,పెన్ పవర్, ఏప్రియల్ 17;** ఈనెల20 తేదీన సోమవారం ఉదయం 11 గంటలకు అడ్డతీగల గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక అధికారి ఏ. వి. వి కుమార్ వారి అధ్యక్షతన పంచాయతీ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఈ క్రింది తెలిపిన తేదీలలో ఈ దిగువ ఉదాహరించిన పంచాయతీ తాలూకా సంత మార్కెట్ బహిరంగ వేలంపాటను వేయుటకు తేదీ ఖరారు అయింది. 01 - 04 - 2026 నుండి31 - 03 -2027 ఒక సంవత్సరం కాలంనకు వారపు సంత మరియు రోజువారి ఆసిలు, నిర్ణీత రేట్లపై వసూలు చేసుకొనుటకు, వేలంపాట నిర్ణయము తేదీ 20 - 04 -2026 తేదీన గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాటకు కు నిర్ణయించబడింది. దీనికి షరతులు కూడా గ్రామపంచాయతీ విడుదల చేసింది, ఇందులో భాగంగా పాటదారులు స్థానికులై ఉండి గిరిజన కులస్తులై ఉండవలెను, పాటలో పాల్గొని వారు ముందుగా చెల్లించవలసిన ధారావత్ రూ 5000/- రూపాయలు చెల్లించి పాటలో పాల్గొనవలెను. ఈ అర్హతలు కలిగిన వారు బహిరంగ వేలంపాటకు హాజరు కావచ్చునని ప్రత్యేక అధికారి మరియు అభివృద్ధి అధికారి తెలిపారు.

# సిపిఐ సీనియర్ నేత మృతి.



**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 17.**భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు సూరం వెంకటేశ్వర్లు 67 శుక్రవారం తెల్లవారుజామున కూనవరంలోని ఆయన నివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు.వెంకటేశ్వర్లు మృతికి సిపిఎం,సిపిఐ, తెలుగుదేశం,జనసేన,బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురు సంతాపం తెలిపారు.సిపిఐ సీనియర్ నాయకులు జుత్తుక సూర్య చంద్రావు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు లేని లోటు సిపిఐ లో ఎవరు తీర్చలేనిదని అన్నారు.మూడుసార్లు వార్డు మెంబర్ గా గెలిచి పార్టీ కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. వెంకటేశ్వర్లు భౌతిక కాయంపై ఎర్రజెండాలు కప్పి జోహార్లు అర్పించారు.సంతాపం తెలిపిన వారిలో సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు,సహాయ కార్యదర్శి వాసం రాము, గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు,మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు,జిల్లా కౌన్సిల్ సభ్యులు గుంటుక రంజిత్ కుమార్,జిల్లా మహిళా సంఘం నాయకురాలు గుంటుక కుసుమ తదితరులు ఉన్నారు.




## రూరల్ మండలంలో 65 శాతం ఆస్తి పన్ను వసూలు

### లక్ష్యం రూ.32 కోట్లు కాగా, వసూలు మాత్రం 18.82 కోట్లు



**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఏప్రిల్ 17:**రాజమహేంద్రవరం రూరల్ మండలంలో ఆస్తి పన్ను వసూళ్ళు ఆర్థిక సంవత్సరం (2025 బి2026 ) మార్చి 31వ తేదీతో ముగిసినప్పటికీ నత్త నడకన సాగుతోంది. మండలంలో ఆస్తి పన్ను వసూళ్లు లక్ష్యం సుమారు రూ 32 కోట్లు కాగా, ఇప్పటివరకు వసూళ్లు అయింది రూ. 18.82కోట్లు మాత్రమేనని రూరల్ ఎంపి డిఓ ఆర్మ్ స్ట్రాంగ్ తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శుల మంచి సమాచారం అందుతుంది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల్లో ఆస్తి పన్ను వసూలు చేయడానికి పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు సమైక్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాయి. ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా జిల్లా పంచాయతీ శాఖ అధికారి వి శాంతామణి స్వయంగా రంగంలోకి దిగి మండలశాఖ అధికారులను, సంబంధిత పంచాయతీ కార్యదర్శిలను, సిబ్బందిని వెంటబెట్టుకొని ఆయా పంచాయతీ ల్లో బకాయి దారుల ఇళ్లకు వెళ్లి ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. రాజకీయ పక్షాలకు చెందినవారు, విద్యా వ్యాపార వాణిజ్య సంస్థల నిర్వాహకులు సంవత్సరాలు తరబడి లక్షల్లో బకాయిలు పడ్డట్టు తెలుస్తుంది. వీరి వద్ద నుంచి బకాయిలను వసూలు చేయడంలో పంచాయతీ కార్యదర్శులకు, మండల అధికారులకు కష్టంగా మారిందని, జిల్లాస్థాయి అధికారులు వచ్చినప్పుడు కూడా పెద్ద బకాయిదారుల తీరు మారడం లేదని తమకు రాజకీయ పలుకుబడి ఉందని, బిల్లు లో తేడాలు ఉన్నాయని రకరకాల కారణాలతో తప్పించుకుంటున్నారని జిల్లా అధికారుల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో 100 శాతం వసూలు చేయాలని ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఒత్తిడి ని తట్టుకోలేకపోతున్నామని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. రాజవోలు గ్రామంలో 80 శాతం, బొమ్మూరు గ్రామంలో 82 శాతం, హుక్కుంపేట గ్రామంలో 68 శాతం, ధవలేశ్వరం గ్రామంలో 50 పిడింగోయ్య గ్రామంలో 56 శాతం, సాటిలైట్ సిటీ గ్రామంలో 62 శాతం, కాతేరు గ్రామంలో 70 శాతం, కోలమూరు గ్రామంలో61 శాతం,తొర్రేడు గ్రామంలో 100 శాతం, వెంకటనగరం గ్రామంలో 74 శాతం అయినట్లు ఎంపీడీవో తెలిపారు. ధవలేశ్వరం గ్రామపంచాయతీలో అత్యధికంగా సుమారు రెండున్నర కోట్ల రూపాయలు బకాయిలు రావాల్సి ఉంటుందని, ప్రధానంగా ఈ పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమల నుంచి వసుళ్ళు కావాల్సి ఉందన్నారు. జిల్లా ఉన్నత అధికారుల సహకారంతో ప్రభుత్వ సంస్థల నుంచి పన్నులు వసూలు చేసే కార్యాచరణ ను చేపట్టామని తెలిపారు. మండలంలోని పలు పంచాయతీల్లో సుమారు 50 వేల రూపాయల పైగా బకాయిలు పడిన వారు సుమారు 500 పైబడి ఉండగా , లక్ష రూపాయలు పైబడి బకాయి ఉన్నవారు మరో 50- 60 మంది వరకు ఉన్నారని అన్నారు. మొండి బకాయిదా రులకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆస్తుల జప్తు నోటీసులు, బకాయిలు ఉన్నట్లు ప్రజలకు బహిరంగంగా తెలిపే బ్యానర్లు ప్రదర్శిస్తున్నామని ఆయన తెలిపారు. వీరిలో విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, నిర్వహించేవారు రాజకీయ నేతలు ఉన్నారని తెలిపారు

## సొసైటీ డైరెక్టర్ దుర్గారావు అకాల మృతి

### సంతాపం వ్యక్తం చేసిన ఛైర్మన్, సొసైటీ ఉద్యోగులు



**పెన్ పవర్, ఉంగుటూరు ఏప్రిల్ 17:**చేబ్రోలు విశాల సహకార సంఘం (నారాయణపురం సొసైటీ) త్రిసభ్య కమిటీ సభ్యుడు (డైరెక్టర్), సీనియర్ టీడీపీ నాయకుడు బొట్టా దుర్గారావు (63) శుక్రవారం అకాల మరణం చెందారు.


ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కడియాల రవిశంకర్, డైరెక్టర్ గౌతు బాల భాస్కర్, సీఈవో అయ్యంకి రంగనగేష్తో పాటు సొసైటీ ఉద్యోగులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.

సొసైటీ అభివృద్ధిలో డైరెక్టర్‌గా దుర్గారావు అందించిన సహకారం, సేవలను వారు స్మరించుకున్నారు.



బొట్టా దుర్గారావు

## ఇంటింటా జన గణన చేపట్టిన ఎంపీడీఓ గోవిందు.





**ఎంపీపీ, జడ్పీటీసీ వివరాలు నమోదు.**

**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 17:--**జనగణన కార్యక్రమం ఇంటింటివెళ్లి నిర్వహించిన గోకవరం ఎంపీడీవో ఎమ్ గోవిందు. స్వీయ గణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నమోదు కార్యక్రమం నిర్వహిండం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ అడపా భరత్ కుమార్ , ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జడ్పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ , రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు లను కలిసి డిజిటల్ స్వీయ గణన పై అవగాహన కల్పిచామని ఎంపీడీవో తెలిపారు.ఏ ఎస్ ఓ భవాని, ఎంపీడీఓ కార్యాలయ ఏవో డి శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ తో కలిసి స్వీయ గణన ప్రక్రియ గురించి వివరించడం జరిగిందన్నారు., ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది మీ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజా నాయకులకు ప్రజలకు స్వీయ గణనపై అవగాహన కల్పించడం మరియు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా ఖచ్చితమైన మరియు సమగ్రమైన జనగణన నిర్వహణ చేయడం ప్రధాన లక్ష్యమని ఎంపిడిఓ గోవిందు తెలిపారు.

## దేవదాయ భూముల అన్యాక్రాంతంపై విచారణ



### దేవాలయ ఆస్తుల పరిరక్షణకు గ్రామస్థుల పోరాటం

**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 17:--**మండలంలోని, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలోని పురాతన శ్రీ రాములవారు ఆలయానికి సంబంధించిన సుమారు 6 కోట్ల విలువ చేసే 5.72 ఎకరాల భూములు అన్యాక్రాంతం మయ్యాయని, ఫలితంగా పురాతన దేవాలయంలో స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు కష్టతరంగా మారాయని గ్రామానికి చెందిన యువకులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎస్టిపి శ్రీనివాస్ తన సిబ్బందితో శుక్రవారం గ్రామస్తులు, ఫిర్యాదుదారులతో చర్చించారు. ఆలయ భూములు పరిరక్షించుటకు దేవదాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. సకాలంలో ఫిర్యాదు పరిష్కరించి, ఈ భూముల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వ్యచ్చించాలని, అధికారులు కాలయాపన చేసి ఫిర్యాదులను నిర్వీర్యం చేస్తే, గ్రామస్తులంతా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అధికారులకు తెలియజేశారు.

# తాడేపల్లిగూడెంలో జనగణన-2027 క్షేత్రస్థాయి పనులు ప్రారంభం





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 17.** తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో జనగణన-2027 కార్యక్రమం క్షేత్రస్థాయి పనులు మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్యూమరేటర్లు మరియు జనగణన సిబ్బందితో కలిసి 1వ వార్డులో ఇంటింటి సర్వే పనులను పరిశీలించారు. ఫేస్-1లో భాగంగా హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ వివరాల సేకరణ జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ యేసుబాబు మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధికి, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఆధారమని, ప్రజలందరూ ఎన్యూమరేటర్లకు సరైన సమాచారం అందించి సహకరించాలని కోరారు. సేకరించే సమాచారం పూర్తి గోప్యంగా ఉంచబడుతుందని, ప్రజలు ఎటువంటి అపోహలకు తావివ్వవద్దని సూచించారు.


ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు అసిస్టెంట్ సిటీ ప్లానర్ సీతారామ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జగదీశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ హరీష్ ,+1గుమస్తా విజయ్ ,ఏఎస్ఓ రజిని, ఎనిమినేటర్ లు మరియు సూపర్వైజర్ లు పాల్గొన్నారు.


## హిందూధర్మం వికసించాలి :ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 17.** దేవాలయాల్లో పూజలు, జాతరలు, తదితర సంప్రదాయ ఉత్సవాల నిర్వహణ ద్వారా హిందూ ధర్మం వికసించాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం గ్రామీణ మండలం, ఇటుకుల గుంట గ్రామంలో, శ్రీ శ్రీ శ్రీ తీర్ధాల మంగమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే శుక్రవారం దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ అమ్మవారి ఆలయాన్ని నిర్మించిన టిడిపి సీనియర్ నాయకుడు వాడపల్లి సుబ్బరాజును అభినందించారు. విలువలతో కూడిన సమాజం ఏర్పడాలంటే ఆధ్యాత్మిక చింతన అవసరమని, అందుకు ఆలయాల నిర్మాణం దోహదం చేస్తుందని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు హిందువులంతా ఐకమత్యంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గోకవరం లో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం భర్త మృతి భార్యకు తీవ్రగాయాలు.





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 17:--** గోకవరంలోని గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెంటపల్లి గ్రామానికి ముల్లికి వెంకన్న అనే వ్యక్తి మృతి చెందాడు. తన భార్య నాగమణి తీవ్ర గాయాల పాలే హాస్పటల్లో చికిత్స పొందుతుంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి గోకవరం శివారు సూర్యనారాయణ గుడి,హాట్సప్ సమీపము గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెంటపల్లికి చెందిన ముల్లికి వెంకన్న దంపతులు గోకవరం లో ఒక హోటల్లో పనిచేస్తున్నట్లు తన కూలి పని ముగించుకుని పెంటపల్లి కి తిరిగి వెళ్తుండగా కోరుకొండ వైపు నుంచి వస్తున్న ఎ పి 31 సీఎం 7189 నెంబరు గల హోండా సిటీ కారు గుద్దగా భార్యా భర్తలిద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో వీరిద్దరిని అంబులెన్స్ లో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా భర్త మరణించాడని భార్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుందని గోకవరం పోలీసులు తెలిపారు. ప్రమాద సంఘటన సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బలుసులమ్మకు శాశ్వత అన్నదాన నిధి



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 17:** తాడేపల్లిగూడెం పూరదేవత శ్రీ బలుసులమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం ఘనంగా అన్న సమారాధన జరిగింది. దాతల సహకారంతో శాశ్వత అన్నదాన నిధిని ఏర్పాటు చేసి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు శుక్రవారం ఇతర పర్వదినాల్లో అమ్మవారిని దర్శించుకునే భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ చేపడతామని జాతర నిర్వాహకులు శ్రీరంగం అంజి పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ , పురప్రజల సహకారంతో జాతర అత్యంత వైభవంగా కనుల పండుగ జరిగిందని పేర్కొన్నారు. తిరుమల బిల్డర్స్ అధినేత తిరుమళ్ళ సూరిబాబు మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా నలువైపుల రోడ్లను అభివృద్ధి చేసేందుకు కార్యచరణ జరుగుతుందని పేర్కొన్నారు. బలుసులమ్మ తల్లి జాతర దేశ విదేశాల్లో కూడా మంచి పేరు వచ్చిందని పేర్కొన్నారు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో పాటు ఆయన తనయుడు రాజేష్, శ్రీరంగం అంజి మిత్ర బృందం రేయింబవళ్లు శ్రమించి జాతర కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారన్నారు . ఈ కార్యక్రమంలో దాట్ల జగన్నాథరాజు, కళ్యాణం రామచంద్రావు , నాయుడు బాలాజీ , రుద్రా విజయ్ , గంటా మావుళ్ళ , మల్లిడి రాంబాబు , చవాకుల రమణ తదితరులు పాల్గొన్నారు. తిరుమల బిల్డర్స్ అధినేత తిరుమళ్ళ సూరిబాబు సతీమణి తిరుమళ్ళ లలితా కళ్యాణి పుట్టినరోజును పురస్కరించుకొని అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం అన్న సమారాధనకు ఆర్థిక సహకారం అందించారు. మరో భక్తుడు కలిసేట్టి రాంబాబు పుట్టినరోజు సందర్భంగా అమ్మవారి అన్న ప్రసాదన్నకు ఆర్థిక సహకారం అందించారు

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మూడోసారి నియమితులైన

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సత్కరించిన డ్వాక్రా మహిళలు





**తసేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 17** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మూడోసారి నియమితులైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ సునీత దంపతులను పలువురు మహిళా సంఘాలు డ్వాక్రా మహిళలు శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరచడంతో పాటు మెరుగైన పాలన అందిస్తూ కూటమి మరో 15 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారం ఉండడానికి ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమితులైన మంత్రి నిమ్మల రామా నాయుడు, మాజీమంత్రి ఆచంట ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణ , శాసనమండలి మాజీ చైర్మన్ ఎం ఏ షరీఫ్, మాజీ ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షులు రామరాజు తదితర నలుగురు ప్రముఖులను నియమించడం అభినందనీయమని పేర్కొన్నారు.

గతంలో పెద్దలు యర్రా నారాయణస్వామి , మెంటే పద్మనాభం తదితర ప్రముఖులు సభ్యులుగా పని చేశారని ఇప్పుడు పశ్చిమగోదావరి జిల్లా నుంచి టిడిపి పొలిట్ బ్యూరోలో నలుగురికి అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు

## జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 17:--** టిడిపి కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షుడు,మాజీ జడ్పీ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పుట్టినరోజును పురస్కరించుకొని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి తన అభిమానం చాటుకున్నారు గోకవరం తెలుగు తమ్ముళ్లు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, మండల పార్టీ అధ్యక్షులు పిల్ల అర్జున సారధి (చంటిబాబు), మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, నియోజవర్గ మహిళ అధ్యక్షురాలు కోట సత్యవతి సూరిబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు అల్లాడ అరుణ, మండిగ గంగాధర్, భూపతి పాలెం స్కూల్ తల్లిదండ్రుల కమిటీ చెర్మన్ గళ్ళ రాము, ఉంగరాల గణేష్, పోసిన ప్రసాద్,పల్లెల బాబి,నాగం వెంకటపతి,నలమహారాజు, దిండిరాజు, చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రూ.76 లక్షలతో ఆర్వీ నగర్ మహిళా పార్క్ అభివృద్ధి

✷ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఏప్రిల్ 17:** స్థానిక 43వ డివిజన్ పరిధిలోని ఆర్వీ నగర్‌లో మహిళల కోసం నిర్మించిన ఉమెన్స్ పార్కులో రూ. 76 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఈ పార్క్‌కు మహిళలు గత ఐదు సంవత్సరాలుగా ఈ పార్క్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నారని తెలిపారు. పార్క్ అభివృద్ధి కోసం రూ. 76 లక్షల వ్యయంతో సమగ్ర సుందరీకరణ పనులు చేపడుతున్నామన్నారు. ఈ పనుల్లో భాగంగా కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు, గ్రిల్స్ ఏర్పాటు, గ్రావెల్ వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఆడిటోరియం విత్ ప్రొజెక్టర్, సెంట్రల్ సీటింగ్ ఏరియా

- పాలీకార్బొనేట్ గ్రీన్ హౌస్ నిర్మాణం

యోగా ప్లాట్‌ఫార్మ్‌కు ఎంఎస్ రూఫ్

గ్రీనరీ కోసం డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్

చిన్నారుల ఆటపరికరాలు, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ పెయింటింగ్, ఆర్ట్ వర్క్, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించి, రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పార్కులు, వాకింగ్ ట్రాక్స్, గ్రీనరీ తో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. నగరంలో 25 నుండి 30 పార్కులలో అభివృద్ధి పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈఎంఆర్ఎస్‌కు గర్వకారణం

✷ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన జయరామకృష్ణ



**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 17:** పోలవరం జిల్లా చింతూరు ఈఎంఆర్ఎస్ పాఠశాల విద్యార్థులు తాజాగా ప్రకటించిన పరీక్షా ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తెచ్చారు. ఈ ఫలితాల్లో ఎం. జయరామకృష్ణ 500 మార్కులకు గాను 478 మార్కులు (95.60శాతం ) సాధించి రాష్ట్ర ఏకలవ్య పాఠశాలలతో పాటు పోలవరం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్నారు. బి. నవతేజ 447 మార్కులు (89.40శాతం )తో ద్వితీయ స్థానం, ఎం. వెంకటలక్ష్మి 437 మార్కులు (87.40శాతం )తో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ చింతూరు ప్రాజెక్ట్ ఆఫీసర్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దలీప్ సింగ్‌ను అభినందిస్తూ, ఆయన నాయకత్వం, క్రమశిక్షణ, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మార్గదర్శకత్వం, బోధనా సిబ్బంది కృషి, సమర్థవంతమైన బోధన పద్ధతులు విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంలో ప్రిన్సిపాల్ కీలక పాత్ర పోషించారని వివరించారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ దలీప్ సింగ్‌తో పాటు బోధనా సిబ్బందిని తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు అభినందించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

